


ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం 23 డిసెంబర్ 2024 , పేజీలు 03

## స్వర్ణ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

సారంగాపూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్న్యూస్:



సారంగాపూర్ మండలం స్వర్ణ ప్రాజెక్టు ద్వారా దిగువ ఆయకట్టు రైతులకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు, ఆయకట్టు రైతులు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీజేపీ కరిపి విలాస్, నాయకులు,రైతులు, నీటిపారుదల శాఖ అధికారులు,మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, రావుల రాంనాథ్, మేడిసేమ్మే రాజు, కరిపే విలాస్, రాంశంకర్ రెడ్డి, ముత్యం రెడ్డి, భూమా రెడ్డి, బడి పోతన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాక వెంకటస్వామి 10 వ వర్ధంతి వేడుకలు

మందమర్రి, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:



స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రివర్యులు కాక వెంకటస్వామి 10 వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మందమర్రి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్ లు పాల్గొని కాకా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాక వెంకటస్వామి దేశంలోనే అతిపెద్ద నాయకుడని ఎమర్జెన్సీ సమయంలో కాంగ్రెస్ పార్టీకి కార్యాలయం కరువైన సందర్భంలో కాక వెంకటస్వామి నివాసం ఉంటున్న గృహాన్ని పార్టీ కార్యాలయంకు ఇవ్వడం జరిగిందని, అలాగే సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకుపోయి మూసివేసే పరిస్థితుల్లో కాక వెంకట స్వామి సింగరేణి సంస్థను కాపాడడం జరిగిందని, అలాగే కార్మికులు రిటైర్మెంట్ కార్మికులకు పెన్షన్స్ స్కీము ఇప్పించిన ఘనత కాక వెంకటస్వామికి దక్కుతుందని అన్నారు. అలాగే హైదరాబాదులో కనీసం ఉండడానికి ఇల్లు లేని పేద ప్రజలకు దాదాపు 70 వేల గుడిసెలు ఇప్పించిన ఘనత కాక వెంకటస్వామికి దక్కుతుందని అలాగే చెన్నూరు మంచిర్యాల బెల్లంపల్లి ప్రజలు గోదావరి నీరు తాగుతున్నారంటే దానికి కారణం కాకా వెంకటస్వామి అని, ప్రతి ఒక్క కార్యకర్త అతని ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనకం రాజు, ఎండి సుకూర్, మంకు రమేష్, ఎండి పాషా, తిరుమల్ రెడ్డి, జమాల్పూర్ నర్సోజి, అందుగుల లక్ష్మణ్, రెడ్డి ఐలయ్య, వీరు ఎర్ర రాజు, రాయబారపు కిరణ్, రాచర్ల గణేష్, ఎండి షరీఫ్, రంజిత్, కడలి శ్రీనివాసరావు, మాయ తిరుపతి, సొతుకు ఉదయ్, భాగం రవి, తుముల శ్రీనివాస్, గంగిపల్లి రాజేశం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

### - బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

బెల్లంపల్లి, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బెల్లంపల్లి ఏసిపి ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక ఏఎంసీ క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ పోటీల్లో నాలుగు జట్లు పాల్గొన్నాయి. మందమర్రి వారియర్స్, బెల్లంపల్లి టౌన్ హంటర్స్, తాండూరు పాంథర్స్,




బెల్లంపల్లి రూరల్ లెజెండ్స్ జట్లు ఈ పోటీల్లో పాల్గొనగా బెల్లంపల్లి రూరల్ లెజెండ్స్ జట్టు తాండూరు పాంథర్స్ జట్లు ఫైనల్ లో తలపడగా తాండూరు పాంథర్స్ జట్టు విజేతగా నిలిచింది. ఈ పోటీలలో గెలుపొందిన ఇరు జట్లకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓడినవారు నిరుత్సాహపడకుండా మరో పోటీలో గెలుపుకోసం కృషిచేయాలన్నారు. ప్రతిరోజు పోలీసులు విధి నిర్వహణలో భాగంగా ఎంతో శ్రమకోర్చి విధులు నిర్వహిస్తుంటారని అలాంటి వారికి ఈ క్రీడా పోటీల ద్వారా మానసిక ఉల్లాసం, శరీర ధారుఢ్యం పెంపొందుతుందని ఏసిపి అన్నారు. క్రీడా మైధానంలో నాలుగు జట్ల పోలీసు అధికారులు,సిబ్బంది క్రికెట్ పోటీల ద్వారా ఆటవిడుపు పొందారు.ఈ కార్యక్రమంలో సిఐలు అఫ్జలుద్దిన్, కుమార్ స్వామి, శశిధర్ రెడ్డి, దేవయ్య సబ్ డివిజన్ ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## అడవిని సందర్శించిన శిక్షణ ఎఫ్బీఓలు

బెజ్జూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:

బెజ్జూర్ రేంజ్ పరిధిలోగల కుష్ణపల్లి సెక్షన్ లోని ఇందర్గాం బీటును ఆదివారం ఎసిడి రామ్మోహన్ ఆధ్వర్యంలో శిక్షణ ఎఫ్బిఓ లు సందర్శించారు.ఈ సందర్భంగా దూలపల్లి 36వ ఎఫ్బిఓ శిక్షణ అభ్యర్థులు శిక్షణలో భాగంగా అడవిని సందర్శించి ఇందర్గాం బీటులో గల రాముడు భీముడు టేకు చెట్లు,గడ్డి మైదాన ప్రాంతాలను పరిశీలించినట్లు డిఆర్ఓ శ్రావణ్ తెలిపారు.అటవీ రక్షణకై తీసుకుంటున్న చర్యలను వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్బిఓ వెంకటేశం,సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ విద్యార్థుల పాఠ్యంశాలలో కాకా జీవిత చరిత్రను ముద్రించాలి

**బెల్లంపల్లి, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ విద్యార్థుల పాఠ్యంశాలలో ఉద్యమ నేత, మాజీ కేంద్ర మంత్రి కాకా (గడ్డం వెంకట స్వామి) జీవిత చరిత్రను ముద్రించి అయన స్ఫూర్తిని దేశానికీ తెలియచేయలని ఆరిజిన్ డైరీ సి ఈ ఓ కందిమల్ల ఆదినారాయణ అన్నారు. ఆదివారం కాకా వర్ధంతి



సందర్భంగా బెల్లంపల్లి లో స్థానిక నేతలతో కలిపి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను పునికి పుచ్చుకున్న కాకా కార్మికుల పాలిట దైవంగా మారారని అన్నారు. కార్మికుల కోసం వేల గుడిసెలు వేపించి గుడిసేల వెంకటస్వామి గా, తెలంగాణ ప్రజలకు తానే పెద్ద దిక్కుగా నిలబడి కాకాగా పేరు పొందారని అన్నారు. ఉద్యమ నాయకులందరు కాకా వారసులేనని, తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి అయన చేసిన సేవలు చిరస్మరనీయం అని అన్నారు.మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరిజిన్ డైరీ ని మోసం చేసి ప్లాంటూ నిర్మాణం కోసం అమ్మిన భూమిని పేదలకు పంచి పెట్టి, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్, పెద్దపల్లి ఎంపి వంశీ లు కాకా పేరు నిలబెట్టాలని కోరారు.

## ఘనంగా కాకా వర్ధంతి

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



కేంద్ర మాజీ మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి 10వ వర్ధంతి సందర్భంగా రామకృష్ణాపూర్ కాంగ్రెస్ శ్రేణులు పార్టీ కార్యాలయంలో కాకా చిత్రానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడుతూ సింగరేణి కార్మికులకు పెన్షన్ పథకాన్ని తీసుకొచ్చారని, పేదవారి ఇళ్ల స్థలాల కోసం పాలకులను ఎదురించి బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారని స్మరించుకున్నారు. అనంతరం స్థానిక రవీంద్రఖని రైల్వే స్టేషన్ వద్ద పనిచేయుచున్న కూలీలకు కాకా వర్ధంతి సందర్భంగా అన్నదానకార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్, పలిగిరి కనకరాజు,గోపు రాజాం, బత్తుల వేణు,కుమార్ గౌడ్,గూడ సత్తయ్య, నక్క శ్రీను, నల్లూరి రాజు, రామ్ సాయి సంపత్, రవీందర్, భైర మల్లేష్, సంగ తిరుపతి, సత్యపాల్, భాస్కర్, రామస్వామి, నర్రా శ్రీను, రేషవేణ మల్లేష్, పందిరి లింగయ్య, ప్రసాద్, సారయ్య మహిళ నాయకురాళ్లు కౌన్సిలర్ పార్వతి విజయ, సునీత, మహిళలు కాకా అభిమానులు పాల్గొన్నారు.

## నేడు సిసిఐ పత్తి కొనుగోళ్లు నిల్పివేత

**-మార్కెట్ శాఖ కార్యదర్శి ఇర్ఫాన్ అహేమద్ ఖాన్**

**జైనూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

నేడు సిసిఐ ద్వారా పత్తి కొనుగులు నిల్పివేస్తున్నట్లు జైనూర్ మార్కెట్ శాఖ కార్యదర్శి ఇర్ఫాన్ అహేమద్ ఖాన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పత్తి జిన్నింగ్ మిల్లు లలో పత్తి అధిక నిల్వ కావడం తో రేపు అనగా సోమవారం రోజున సిసిఐ ద్వారా పత్తి కొను గోళ్ళు నిల్పివేస్తున్నాట్లు తెలిపారు. ఇట్టి విషయానికి రైతులు గమనించాలని కోరారు.

## కన్నుల పండువగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

**-శరణుఘోషతో పులకించిన గోదావరి తీరం..**

**సోన్, డిసెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్:**




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మొట్టమొదటి అయ్యప్ప ఆలయమైన సోన్ మండలం కడ్తాల్ గ్రామ శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో ఆదివారం నిర్వహించిన ఆరట్టు ఉత్సవం కన్నులపండువగా జరిగింది. ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, విశేష అలంకరణ చేశారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అయ్యప్ప భక్తుల



సంకీర్తనలు, నృత్యాల మధ్య సోన్ గ్రామ సమీపంలోని గోదావరి నది తీరానికి పాదయాత్రగా పల్లకి సేవను తీసుకెళ్లారు. నదిలో స్వామివారికి వివిధ రకాల పువ్వులు, నదీజలం, పంచామృతంతో అభిషేకం చేసి ప్రత్యేక హారతినిచ్చారు. భక్తుల అయ్యప్పనామ శరణుఘోషతో గోదావరి తీరమంతా మార్మోగింది. అనంతరం ఆలయానికి చేరుకుని ఉంజల్ సేవ నిర్వహించారు. కౌట (బి) గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి గురుస్వామి శిష్య బృందం ఆలపించిన అయ్యప్ప భక్తి గేయాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ గురుస్వామి నర్సారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ ఉత్సవంలో జిల్లా నుంచే కాకుండా వివిధ ప్రాంతాల అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తుల సందడితో కిటికిటలాడిన అడెల్లి పోచమ్మ ఆలయం

**సారంగాపూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**





మహా పుణ్యక్షేత్రమైన దేవస్థానం అడెల్లి పోచమ్మ వద్ద భక్తులు బోనాలతో వివిధ కార్యక్రమాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేవదాయ శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు విన్నపము ఏమనగా ఎక్కడబడితే అక్కడ భవనాలు కడుతున్న సమయంలో ట్రాఫిక్కు సమస్య వాటిల్లడం ఇబ్బంది అవుతుందని ప్రజలు కోరుకుంటున్నారు. దయచేసి సామాన్య ప్రజలకు భక్తులకు బస్సు సౌకర్యాలు పెంచి, ఎక్కడబడితే అక్కడ కొన్ని భూములలో ఫెన్సింగ్ వైర్ వేయడం వల్ల భక్తులకు చాలా ఇబ్బంది ఏర్పడుతుందని వాపోతున్నారు. అమ్మవారికి మొక్కులు తీర్చుకునే భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

రామకృష్ణాపూర్ ఐఎఫ్టియు కార్యాలయంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు గత పది సంవత్సరాలుగా టి.ఆర్.ఎస్ ప్రభుత్వం వేతనాలు పెంచలేదు కనుక సింగరేణి




వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు టి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలను ఓడించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించడం జరిగింది. ఈ ఎమ్మెల్యేలు ఎన్నికల సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం లో నిర్లక్ష్యం వహిస్తుంది. అలాగే కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లిస్తున్నారు. సింగరేణిలో 2013 సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదు. అలాగే సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు2016 సంవత్సరంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సిన అవసరం ఉంది. కానీ ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి వేతనాలు పెంచే ఆలోచన చేయడం లేదు. కేవలం సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు రోడ్ బిల్డింగ్ జీ.వో. వేతనలతో సరిపెట్టుకుంటున్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సింగరేణిలోని అన్ని డిపార్ట్మెంట్ కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఎస్‌సిసిడబ్ల్యూయు- ఐఎఫ్ టియు) డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డి. బ్రహ్మానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు బందు అశోక్, రాష్ట్ర నాయకులు గజ్జి మల్లేష్, ముత్యాల, వెంకటేష్, డివిజన్ నాయకులు రంజిత్, అప్పారావు, నాగరాజు, శంకర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ పివి రావు 19వ వర్ధంతి వేడుకలు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



రామకృష్ణాపూర్ లో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో మాల మహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పి వి రావు 19 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి క్యాండిల్స్ వెలిగించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పలిగిరి కనకరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1997 లో మాల మహానాడు సంఘాన్ని స్థాపించి మాలల ఐక్యత కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకోని మాలల హక్కుల కోసం దళిత జాతీ ఐక్యత కోసం ఏనలేని పోరాటం చేసిన నాయకుడని 2005 ఉద్యమ సమయంలో ఢిల్లీలో గుండె పోటుతో హఠన్మరణం చెందారని గుర్తుచేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోక శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, పట్టణ నాయకులు పోతుల మురళీ కృష్ణ , బీసా శ్రీనివాస్, బత్తుల వేణు, రొడ్డ రమేష్, బోనగిరి రవీందర్, నిర్ల రవీందర్ పాల్గొన్నారు.

## అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

**తలమడుగు, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



అమిత్ షా అంబేద్కర్ కి క్షమాపణ చెప్పాలి మాల సంక్షేమ సంఘం డిమాండ్. తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలాలు చెయ్యడం జరిగింది. తలమడుగు మండల అధ్యక్షుడు గూకుంటి క్రాంతి కుమార్ మాట్లాడుతూ బాబాసాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్లో కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఇందులో భాగంగా అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేస్తూ తను ఉన్నటువంటి మంత్రి పదవి నుండి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ లేనియెడల ఇలాంటి ఉద్రిక్తత కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా చేయడానికి వెనుకాడమని హెచ్చరించడం జరిగింది. తక్షణమే అమిత్ షా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని లేనియెడల భారత్ బందుకు పిలుపునిస్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బహుజన నాయకుడు వెంకన్న యాదవ్,తలమడుగు మాల సంక్షేమ సంఘం సభ్యులు గంగన్న, దేవన్న, ప్రకాష్, పొచ్చన్న, గజనంద్, నారాయణ, రాకేష్, రమేష్, భూమాన్న తదితరులు ఉన్నారు.

## రక్తదానం చేసిన భైంసా ఏరియా ఆసుపత్రి సిబ్బంది రాకేష్ స్వామి

**భైంసా టౌన్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**




భైంసా పట్టణంలోని సంజీవిని హాస్పిటల్ లో జౌల(బి)గ్రామానికి చెందిన బాగ్యశ్రీ అనే పేషంట్ కు ఎమర్జన్సీ డెలివరీ కోరకు రక్తము అవసరము ఉండగా డాక్టరు సురేందర్ చెప్పగానే ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేసే రాకేష్ స్వామి దీక్షలో ఉన్న కూడా మానవత్వంతో స్పందించి జీవన్ దాన్ రక్తనిధి కేంద్రానికి వచ్చి తన అమూల్యమైన ఏ పాజిటివ్ రక్తము ఇచ్చి ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది.ఇప్పటివరకు 5సార్లు రక్తదానం చేసిన రాకేష్ స్వామిని రోగి బంధువులు, ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు అభినందించారు.

## యువకుడిపై చర్యలు తీసుకోవాలి

**గుడిహత్నూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శనివారం మైనర్ మానసిక వికలాంగురాలైన బాలికపై అత్యాచారం చేసిన యువకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం మాంగ్ సమాజం సభ్యులు పోలీస్ స్టేషన్లో సిఐ భీమేష్ కు ఫిర్యాదు చేశారు బాలికకు మాయమాటలు చెప్పి చట్ల పోశెట్టి అనే యువకుడు ఇంట్లో బంధించి బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు ఇందులో మాంగ్ సమాజం సభ్యులు జికె కుశల్, విఠల్,మారుతి, బాలాజీ, లాహుదాస్,రమేష్, సంజీవ్, సచిన్ తదితరులు ఉన్నారు

## రెవిన్యూ శాఖలో టీఎన్జీవో సభ్యత్వ నమోదు

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 22,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని టిఎన్జీవో భవన్ ఆదివారం రెవెన్యూ శాఖలో వీఆర్ఏలుగా పనిచేస్తూ వివిధ డిపార్ట్మెంట్ లలో రికార్డ్ అసిస్టెంట్స్, జూనియర్ అసిస్టెంట్ లు గా ప్రమోషన్ పొందిన సుమారు 100 కు పైగా ఉద్యోగులందరూ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో టీఎన్జీవో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సభలో అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ వీఆర్ఏ నుంచి ప్రమోషన్లు పొందిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపి,ప్రమోషన్లు రావడానికి టిఎన్జీవో సంఘం చాలా కృషి చేసిందని తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఎదురైన టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మరియు టీ జి ఇ జాక్ చైర్మన్ మారం జగదీశ్వర్ కి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం




కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు, కోశాధికారి ఏ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రామ్ కుమార్, తిరుపతి, అంజయ్య, సంయుక్త కార్యదర్శిలు సునీత, ప్రభు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రావణ్ కుమార్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లే కూలీలై

**తిర్యాణి డిసెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్:**

తిర్యాణి మండలంలోని గంగరావుపేట గ్రామపంచాయతీకి వెళ్లే దారి పూర్తిగా బండలు తేలి, వచ్చిపోయే వారితో పాటు వాహనాలకు ఆటోలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుండడంతో గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్లే కూలీలుగా మారి రోడ్డు పైన ఉన్న బండలను తీసేసి



రోడ్డును మరమ్మత్తులు నిర్వహించారు. ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న తమ గ్రామ పంచాయతీని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దుగ్గపూర్ చింత నుండి గంభరావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం వరకు రోడ్డు నిర్మిస్తే సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో మెడికల్ ను ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీ రావు


**నిర్మల్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీ కుచాడి శ్రీహరి రావు ఆదివారం సాయంత్రం నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఆరోగ్య మెడికల్ ను ప్రారంభించి యాజమానులు వెంకటేష్, దత్తాత్రి లకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. శ్రీహరి రావు వెంట దేవరకోట చైర్మన్ కొండ శ్రీనివాస్ డైరెక్టర్లు ఒడ్నం నరేందర్, గుల్లె రాజన్న, సంతోష్, ఆరె.చిరంజీవి నాయకులు ఏనుగు లింగారెడ్డి, ఎస్.వెంకటరమణరెడ్డి, డా.ఈసవేని మనోజ్ యాదవ్, జీవన్ఆర్. ప్రవీణ్ రావు, గద్దంటి ప్రశాంత్, పిండి గంగమల్లు కుటుంబ సభ్యులు జి.కృష్ణమూర్తి, జి.సంతోష్, మోరేశ్వర్ (రిటైర్డ్ ఎస్సై) తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుతున్న వీధి దీపాలు

-సూర్య కథనానికి స్పందన

**పెంబి, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



గత మంగళవారం "వెలగని వీధి దీపాలు" శీర్షికన సూర్య దిన పత్రికలో వార్త ప్రచురితం అవగా స్పందించిన పంచాయతీ అధికారులు గ్రామంలో నూతన వీధి దీపాలను అమర్చి సమస్యను పరిష్కరించారు. నూతన వీధి దీపాలు అమర్చక గత 20 రోజులుగా 1వ,2వ వార్డుల్లో కాలనీ వాసులు వీధుల్లో చీకటితో ఇబ్బందులు ఎదుర్కోగా సూర్య కథనానికి స్పందించి సమస్యను పరిష్కరించినందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పలు శుభ కార్యక్రమాలకు హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్


**నేరడిగొండ, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలోని కుమారి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ లక్ష్మణ్ గౌడ్ కుమారుని కేశఖండన కార్యక్రమాల తోపాటు పలు శుభ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ హాజరయ్యారు.ఆయన వెంట ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేష్ ఇచ్చోడ బ్లాక్ ప్రెసిడెంట్ మముద్ ఖాన్ బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా బోథ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తూరి లక్ష్మణ్ బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి ఇచ్చోడ మండల అధ్యక్షులు నారాయణ రెడి నేరడిగొండా మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కపిల్ దేవ్ మాజీ ఎంపీటీసీ కురుమే మహేందర్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

**నేరడిగొండ, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక చింతన మార్గంలో నడవాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ బోథ్ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. ఆదివారం రోజున మండలంలోని కుమారి గ్రామంలో నిర్వహించనున్న శ్రీ పరమహంస సచ్చిదానంద సద్గురు శ్రీ సబరిమాత ఆశ్రమ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున కుమారి గ్రామస్తులు ఆడే గజేందర్ ని కలిసి ఆహ్వానం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు సన్మార్గంలో నడవడానికి కృషి చేయాలన్నారు.ఇట్టి కార్యక్రమంలో బోథ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి గ్రామస్తులు ఉన్నారు.